# అర్ఘ్యము

గంగా జలమందు కలసమ్ము నిలిపి సన్నుతుగ నీకు నే సరి అర్ఘ్యము నిత్తు.

రామ నీ కృప నాకు కలుగ వలెనని, రామ తులసమ్మ నేనిచ్చుచుంటి అర్ఘ్యము.

లక్ష్మి నీ కృప నాకు కలుగవలెనని, లక్ష్మి తులసమ్మ నేనిచ్చుచుంటి అర్ఘ్యము.

కృష్ణ నీ కృప నాకు కలుగవలెనని, కృష్ణ తులసమ్మ నీకిచ్చుచుంటి అర్ఘ్యము.

ఒకటవ అర్ఘ్యము వనిత నీకిత్తు ఇష్ట సంపదలు మాకిచ్చి రక్షించు.

రెండవ అర్ఘ్యము నాతి నీకిత్తు నిండార సంపదలు సెలత నాకిమ్ము.

మూడవ  అర్ఘ్యము ముగిద నీకిత్తు ముత్తైదు తనము నాకు ముక్తి వరకిమ్ము.

నాల్గవ అర్ఘ్యము నాతి నీకిత్తు అవని నిదానమ్ము అతివ నాకిమ్ము.

ఐదవ అర్ఘ్యము అతివ నీకిత్తు అష్టైశ్వర్యము అతివ నాకిమ్ము.

గంధ పుష్పాక్షతలు కడు భక్తి తోనూ బృందావన తల్లీ పూజ చేసెదను.

పాయసపు నేతులను పంచదారలను నైవేద్యములనర్పింతు వలినాక్షి నీకు.

ఒత్తి ముక్తిని గాయు, ఉత్తముని గాయు అటు మీద మోక్షమునే తిరుగాడ జేయు.

ఇహ పర సాధనములనిచ్చి రక్షించు.

సుజ్ఞానికీ బోధ చూపి రక్షించు.

జ్ఞాన బోధ నాకు ఇచ్చి రక్షించు.

కుండ లో నుండి భాస్కరుండు రాగా, కన్న వారూ విన్న వారూ చేతి గంధం చెదరకుండా అస్తి నల్లలు అదరకుండా, ముత్యాలు పూజిస్తూ దేవా ముత్యాల వంటి కుమార్తెలవ్వాలి.

పొగడాలు పూజిస్తూ దేవా పొగడాల వంటి కుమాళ్ళవ్వాలి.

పంచ ముహూర్తాలు పూజిస్తూ దేవా అంటే ప్రాణ మాయిత్తు పెనిమిటి అవ్వాలి.

ఆయిచ్చి శ్రీయిచ్చి లక్ష్మిచ్చి రాజ్యమిచ్చి దివాకరా దేవామూర్తి ప్రభాకర బాల భాస్కరా అలంకారా ఆది నారాయణ మూర్తి పన్నెండు అర్ఘ్యములు నీకే అర్పితం.

మిత్ర,రవి,సూర్య,భాను,ఖగ,పూష, హిరణ్యగర్భ,మరీచి,ఆదిత్య,సవిత్ర, అర్క, భాస్కరేభ్యోన్నమః.

arghyamu

gaṃgā jalamaṃdu kalasammu nilipi sannutuga nīku ne sari arghyamu nittu.

rāma nī kṛpa nāku kaluga valnani, rāma tulasamma neniccucuṃṭi arghyamu.

lakṣmi nī kṛpa nāku kalugavalnani, lakṣmi tulasamma neniccucuṃṭi arghyamu.

kṛṣṇa nī kṛpa nāku kalugavalnani, kṛṣṇa tulasamma nīkiccucuṃṭi arghyamu.

ఒkaṭava arghyamu vanita nīkittu iṣṭa saṃpadalu mākicci rakṣiṃcu.

rṃḍava arghyamu nāti nīkittu niṃḍāra saṃpadalu nlata nākimmu.

mūḍava  arghyamu mugida nīkittu muttaidu tanamu nāku mukti varakimmu.

nālgava arghyamu nāti nīkittu avani nidānammu ativa nākimmu.

aidava arghyamu ativa nīkittu aṣṭaiśvaryamu ativa nākimmu.

gaṃdha puṣpākṣatalu kaḍu bhakti tonū bṛṃdāvana tallī pūja cesdanu.

pāyasapu netulanu paṃcadāralanu naivedyamulanarpiṃtu valinākṣi nīku.

ఒtti muktini gāyu, uttamuni gāyu aṭu mīda mokṣamune tirugāḍa jeyu.

iha para sādhanamulanicci rakṣiṃcu.

sujñānikī bodha cūpi rakṣiṃcu.

jñāna bodha nāku icci rakṣiṃcu.

kuṃḍa lo nuṃḍi bhāskaruṃḍu rāgā, kanna vārū vinna vārū ceti gaṃdhaṃ cdarakuṃḍā asti nallalu adarakuṃḍā, mutyālu pūjistū devā mutyāla vaṃṭi kumārtlavvāli.

pgaḍālu pūjistū devā pgaḍāla vaṃṭi kumāllavvāli.

paṃca muhūrtālu pūjistū devā aṃṭe prāṇa māyittu pnimiṭi avvāli.

āyicci śrīyicci lakṣmicci rājyamicci divākarā devāmūrti prabhākara bāla bhāskarā alaṃkārā ādi nārāyaṇa mūrti pannṃḍu arghyamulu nīke arpitaṃ.

mitra,ravi,sūrya,bhānu,khaga,pūṣa, hiraṇyagarbha,marīci,āditya,savitra, arka, bhāskarebhyonnamaḥ.